సాక్షి తిరుపతి

సోమవారం । 25 । మార్చి । 2024



తుంబురు తీర్థం.. సర్వం సిద్ధం

తిరుమలలో తుంబురు తీర్థ ముక్కోటికి భక్తుల సౌకర్యార్థం టీటీడీ అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. - 8లో



సుపరిపాలన వెంటే సకల జనులు

జగనన్న అందించిన సుపరిపాలన వెంటే సకల జనులు ఉన్నారని ఎంపీ గురుమూర్తి తెలిపారు. - 8లో



రంజాన్ వేళలు

	ఇఫ్తార్ సోమవారం (సా)	సహర్ మంగళవారం(ఉ)
తిరుపతి	6-27	4-54
గూడూరు	6-22	4-50

న్యూస్‌రీల్

మానవత్వం పరిమళించె!



గాయపడిన బాలికను కారు వద్దకు తీసుకువస్తున్న ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

శ్రీకాళహస్తి : రోడ్డు ప్రమాద బాధితులను సకాలంలో ఆదుకుని ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి మరోసారి మానవత్వం చాటుకున్నారు. ప్రజలకు సేవలందించడంలో ఎల్లప్పుడూ ముందుండే ఆయన ఆదివారం శ్రీకాళహస్తి మండలంలోని జగ్గరాజుపల్లె వద్ద ఓ వివాహానికి హాజరై తిరుగు ప్రయాణంలో ఉండగా రెండు ఆటో ఢీకొన్న ఘటనను గమనించారు. క్షతగాత్రులను వెంటనే తన కారులో ప్రభుత్వాస్పత్రికి తీసుకెళ్లారు. గాయపడిన వారికి రూ.10వేల ఆర్థికసాయం అందించారు. మెరుగైన వైద్యం కోసం తిరుపతి తరలించాలని అధికారులను ఆదేశించారు. వైద్య ఖర్చుల కోసం అవసరమైతే తనను సంప్రదించాలని సూచించారు. క్షతగాత్రులను ఆదుకునేందుకు తక్షణం స్పందించిన ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి వ్యవహారశైలిని పలువురు అభినందిస్తున్నారు.

ముగిసిన జాతీయ వర్క్‌షాప్



విద్యార్థులతో ఐఐటీ డైరెక్టర్ సత్యనారాయణ, అధ్యాపకులు

ఏర్పేడు : తిరుపతి ఐఐటీలో సిమెంటీయస్ మెటీరియల్స్ అండ్ లేబొరేటరీ టెస్టింగ్ విధానంపై వారం రోజులుగా నిర్వహించిన జాతీయ వర్క్‌షాపు ఆదివారంతో ముగిసింది. ఈ కార్యక్రమానికి దేశం నలుమూల నుంచి ఐఐటీ ప్రొఫెసర్లు, విద్యార్థులు హాజరయ్యారు. ముగింపు కార్యక్రమంలో గాంధీనగర్ ఐఐటీకి చెందిన డాక్టర్ టి.శివతేజ, చెన్నై ఐఐటీ ప్రొఫెసర్ జి.రవీంద్ర పాల్గొని సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. ప్రధానంగా సిమెంటీయస్ సిస్టమ్స్ క్లోజ్ లూప్స్, రవాణా, క్షీణత లక్షణాలు, మన్నిక తదితర అంశాలను ప్రాక్టికల్‌గా వివరించారు. కార్యక్రమంలో ఐఐటీ డైరెక్టర్ కేఎన్ సత్యనారాయణ పాల్గొన్నారు.

నిబంధనల మేరకే మద్యం విక్రయాలు



జానకిరామ్, జిల్లా ఎక్సైజ్ అధికారి

తిరుపతి క్రైం : సార్వత్రిక ఎన్నికల సమయంలోనూ నిబంధనల మేరకే మద్యం విక్రయాలు ఉంటాయని, అదనపు స్టాక్ తెప్పించే ప్రసక్తే లేదని జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ అధికారి జానకిరామ్ వెల్లడించారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం కానిస్టేబుల్ స్థాయి ఉద్యోగితో నిత్యం ప్రతి షాపును తనిఖీలు చేయిస్తున్నామని తెలిపారు. రికార్డుల ప్రకారం స్టాక్ ఉందా లేదా అనే అంశాలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నట్లు వివరించారు. ఈ క్రమంలోనే 9 మంది ఎస్‌ఐలు, ఇద్దరు సీఐల ఆధ్వర్యంలో తనిఖీల పర్యవేక్షణ చేపట్టినట్లు వెల్లడించారు.

శ్రీవారి దర్శనానికి 24 గంటలు

తిరుమల: తిరుమలలో భక్తుల రద్దీ సాధారణంగా ఉంది. క్యూకాంప్లెక్స్‌లో కంపార్ట్‌మెంట్లు అన్నీ నిండిపోవడంతో ఏటీజీహెచ్ వరకు భక్తులు బారులు తీరారు. శనివారం అర్ధరాత్రి వరకు 72,986 మంది స్వామివారిని దర్శించుకోగా, స్వామివారికి కానుకల రూపంలో హుండీలో రూ.2.79 కోట్లు సమర్పించారు. టైం స్లాట్ టిక్కెట్లు కలిగిన భక్తులకు సకాలంలోనే దర్శనమవుతోంది. టిక్కెట్లు లేని భక్తులకు 24 గంటల్లో దర్శనం లభిస్తోంది. ప్రత్యేక ప్రవేశ టిక్కెట్లు కలిగిన భక్తులకు 2 గంటల్లో దర్శనం లభిస్తోంది.

తిరువణ్ణామలైకి ప్రత్యేక బస్సులు



చెంగల్‌రెడ్డి, డీపీటీఓ

తిరుపతి అర్బన్ :పౌర్ణమి సందర్భంగా తమిళనాడులోని తిరువణ్ణామలైకి ఆదివారం ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేశారు. జిల్లాలోని 11 డిపోల నుంచి 124 సర్వీసులను భక్తులకు అందుబాటులోకి తీసుకువచ్చారు. బస్సు ఎక్కే సమయంలో ప్రయాణికుల తోపులాటలకు తావు లేకుండా తిరుపతి బస్టాండ్‌లో ప్రత్యేక సిబ్బందిని నియమించారు. ఈ మేరకు జిల్లా ప్రజారవాణా అధికారి చెంగల్‌రెడ్డి మాట్లాడుతూ వేసవి నేపథ్యంలో తిరువణ్ణామలైకి 11 ఏసీ సర్వీసులు నడుపుతున్నట్లు వెల్లడించారు. భక్తుల రద్దీ మేరకు అదనపు బస్సులు ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. భక్తులు కావాలంటే తక్కువ అద్దెకే బస్సులను పంపిస్తామని చెప్పారు.



పుష్కరిణిలో తెప్పపై విహరిస్తున్న దేవదేవేరులు

దేదీప్యం

తిరుమల శ్రీవారి సాలకట్ల తెప్పోత్సవాలను టీటీడీ వైభవంగా నిర్వహించింది.. ఆదివారం ఐదోరోజు ఉభయ దేవేరీ సమేతంగా తెప్పలపై కొలువుదీరిన శ్రీమలయప్పస్వామిని దర్శించుకుని భక్తకోటి పులకించింది.. పవిత్ర పుష్కరిణిలో ఏడు ప్రదక్షిణలు చేసిన దేవదేవేరులను దివ్యతేజస్సును వీక్షించి పునీతమైంది.. పరిపూర్ణమైన పుణ్యోత్సవంలో పాల్గొని తరించింది. - తిరుమల



శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి సేవలో టీటీడీ ఈఓ ధర్మారెడ్డి

మారిన లెక్కలు.. బాబుకు చిక్కులు!



కుప్పం నియోజకవర్గంలో ఏళ్ల తరబడి కొనసాగిన చంద్రబాబు ఆధిపత్యం అంత్య దశకు చేరిందా..? బురిడీ మాటలకు కాలం చెల్లిందా..? దశాబ్దాలుగా మోసిన ప్రజలకు టీడీపీ అధినేత అసలు తత్వం బోధపడిందా..? వాస్తవాలు గ్రహించిన జనంలో మార్పు మొదలైందా..? ఇన్నేళ్లుగా నల్లేరుపై నడకలా సాగిన చంద్రబాబు గెలుపు ఇకపై కష్టంగా మారబోతోందా..? కుప్పంలో మారిన లెక్కలను గమనిస్తే అసలు నిజం అర్థమవుతోంది. స్థానిక.. పురపాలక ఎన్నికల్లో వచ్చిన ఫలితమే మార్పునకు దర్పణం పడుతోంది. అందుకే టీడీపీ అధినేత వరుస పర్యటనలకు వస్తున్నట్లు ఆ పార్టీ క్యాడర్ భావిస్తోంది.

- 35 ఏళ్లుగా మాటలతోనే చంద్రబాబు గారడీలు
- కేవలం నకిలీ ఓట్లతోనే కుప్పంలో వరుస విజయాలు
- వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో వాస్తవాలు గ్రహించిన ప్రజలు
- స్థానిక ఎన్నికల్లో ఘోరంగా తిరస్కరించిన ఓటర్లు
- సార్వత్రిక సమరంలోనూ ఇదే పునరావృతమవుతుందనే భయంలో తమ్ముళ్లు
- దిక్కుతోచకే చంద్రబాబు తరచూ కుప్పం పర్యటనకు వస్తున్నారంటున్న టీడీపీ నేతలు

సాక్షి, తిరుపతి: కుప్పం నియోజకవర్గ ప్రజల్లో మార్పు కనిపిస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో కుప్పం వాసులు ఇచ్చిన తీర్పే ఇందుకు నిదర్శనం. నేటి పాలనకు.. నాటి టీడీపీ పాలనను బేరీజు వేసుకుంటున్నారు. ప్రస్తుత ప్రభుత్వం ఐదేళ్ల లో డీబీటీ ద్వారా 4,32,067 మంది లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో రూ.1,244.23 కోట్లు నేరుగా జమ చేసింది. నాన్ డీబీటీ ద్వారా 3,03,080 మంది లబ్ధిదారులకు రూ.1,175.21 కోట్లు అందించింది. చంద్రబాబు 14 ఏళ్లు సీఎంగా, ఏడు పర్యాయాలు ఎమ్మెల్యేగా ఉన్నా చెప్పుకోదగ్గ ఒక్క మంచి పథకం తీసుకురాలేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. 35 ఏళ్లుగా కుప్పానికి నీళ్లు తీసుకొస్తానని చెప్పుకుంటూ వచ్చారే తప్ప మాట నిలబెట్టుకున్న దాఖలాలు లేవు. సీఎం వైఎస్ జగన్ ఐదేళ్ల లోనే కుప్పానికి కృష్ణా జలాలను తీసుకువచ్చి స్థానికుల మన్ననలు పొందుతున్నారు.

ఇన్నేళ్లు గెలిపించింది దొంగ ఓట్లే

చంద్రబాబు 1989 నుంచి కుప్పం నుంచి పోటీ చేసి గెలుపొందుతూ వచ్చారు. ఈయన గెలుపునకు కుప్పం వాసుల అమాయకత్వమే కారణమని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. పక్కనే ఉన్న కర్ణాటక, తమిళనాడుకు చెందినవారిని వేల సంఖ్యలో ఓటర్లుగా నమోదు చేయించడమే బాబు విజయానికి ప్రధాన కారణంగా ఆరోపిస్తున్నారు. 2014, 2019 ఎన్నికల్లో ఐఏఎస్ అధికారి చంద్రమౌళిని వైఎస్సార్‌సీపీ అభ్యర్థిగా చంద్రబాబుపై పోటీకి దింపారు. ఎన్నికల సమయంలో కర్ణాటక, తమిళనాడు నుంచి భారీగా వచ్చి ఓట్లు వేసి వెళ్లడం గమనించిన చంద్రమౌళి దీనిపై అధికారులకు ఫిర్యాదు చేశారు. ఆయా ఎన్నికల్లో భారీగా దొంగ ఓట్లు పోలైనట్లు అధికారుల విచారణలో తేలింది. దీంతో 18వేల ఓట్లు ఒకసారి, 34వేల ఓట్లు మరోసారి తొలగించారు.

కుప్పానికి పరుగులు

కుప్పంలో 2014 ముందు ఒక లెక్క ఆ తర్వాత మరో లెక్క అన్న చందంగా మారింది. అప్పటి వరకు అన్ని గ్రామాలు చంద్రబాబు చెప్పిందే వేదంలా.. వేరొకరికి స్థానం లేకుండా భయపెడుతూ.. బెదిరిస్తూ ప్రత్యర్థి లేకుండా జాగ్రత్తపడుతూ వచ్చారు. 35 ఏళ్ల పాటు కుప్పం వాసులను ఆడిస్తూ వస్తున్న చంద్రబాబుకు వైఎస్సార్‌సీపీ ప్రస్థానం ప్రారంభమైన తర్వాత వరుస షాక్‌లు తగలడం మొదలైంది. ప్రతి గ్రామంలో టీడీపీకి పోటీగా వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేసేవారు ముందుకు వచ్చారు. 2019 తర్వాత జరిగిన స్థానిక సంస్థలు, కుప్పం మున్సిపల్ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ క్లీన్ స్వీప్ చేసింది. సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, జెడ్పీటీసీ సభ్యులు, ఎంపీపీలు, మున్సిపల్ చైర్మన్ అందరూ వైఎస్సార్‌సీపీ మద్దతుదారులే విజయం సాధించడంతో చంద్రబాబు మైండ్ బ్లాంక్ అయ్యింది. దీంతో 35 ఏళ్లుగా కుప్పంలో సొంత ఇల్లు నిర్మించుకోవాలనే ఆలోచనే చేయని చంద్రబాబుకు అప్పటికి జ్ఞానోదయమైంది. దీంతో హుటాహుటి ఇంటి నిర్మాణం చేపట్టారు. అలాగే తరచూ కుప్పానికి వస్తున్నారు. 2014–19 మధ్య కాలంలో సీఎం హోదాలో చంద్రబాబు 8 పర్యాయాలు మాత్రమే కుప్పంలో పర్యటించారు. 2019–2024 మధ్య కాలం (నేటి పర్యటనతో కలిపి)లో 13 పర్యాయాలు కుప్పం వచ్చి కనీసం అంటే రెండు, మూడు రోజులు ఉండి వెళ్తున్నారు. ఓటమి భయంతోనే కుప్పానికి పరుగులు పెడుతున్నారని స్థానికులు చర్చించుకుంటున్నారు.



కుప్పం నియోజకవర్గ సమాచారం

2019 ఎన్నికల్లో మొత్తం ఓట్లు	2,13,145
టీడీపీకి పోలైనవి	1,00,164
వైఎస్సార్‌సీపీకి వచ్చినవి	69,426
స్థానిక సంస్థల ఎన్నికల్లో మొత్తం ఓట్లు	1,78,948
టీడీపీ	21,038
వైఎస్సార్‌సీపీ	79,633
కుప్పం మున్సిపల్ ఎన్నికల్లో మొత్తం ఓట్లు	38,213
టీడీపీ	12,377
వైఎస్సార్‌సీపీ	15,696
ప్రస్తుతం ప్రచురితమైన తుది ఓటరు జాబితా ప్రకారం నియోజకవర్గంలోని మొత్తం ఓట్లు	2,23,174

చరిత్రలో నిలిచేలా సంక్షేమం.. అభివృద్ధి

- జగనన్న వెంటే జనం
- బాబు ఎన్ని పొత్తులతో వచ్చినా విజయం మనదే
- ఎన్నికల ప్రచారంలో టీటీడీ చైర్మన్, ఎమ్మెల్యే భూమన



ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి, మేయర్ శిరీష తదితరులు

తిరుపతి మంగళం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చరిత్రలో నిలిచేలా సంక్షేమ.. అభివృద్ధి పథకాలు అమలు చేశారని, చంద్రబాబు ఎన్ని పొత్తులతో వచ్చినా వైఎస్సార్‌సీపీ విజయం తథ్యమని టీటీడీ బోర్డు చైర్మన్, ఎమ్మెల్యే భూమన కరుణాకరరెడ్డి స్పష్టం చేశారు. ఆదివారం తిరుపతి 15, 18వ డివిజన్లలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రతి ఒక్కరితో మాట్లాడి ప్రభుత్వం చేసిన మేలును వివరించారు. అనంతరం ఎమ్మెల్యే భూమన మాట్లాడుతూ 14 ఏళ్ల చంద్రబాబు పాలనలో ప్రజలను మోసగించడం తప్ప చిన్నపాటి మేలు చేసిన పాపాన పోలేదని ఆరోపించారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా నోటికి వచ్చిన అబద్ధాలు చెప్పడం, తర్వాత వాటిని తుంగలో తొక్కడం చంద్రబాబు నైజమని విమర్శించారు. అందుకే ఈ సార్వత్రిక ఎన్నికల్లో చంద్రబాబు సింగిల్‌గా పోటీ చేసే ధైర్యం లేక, ప్రజల్లోకి వచ్చి ముఖం చూపించలేక జనసేన, బీజేపీతో పొత్తులు పెట్టుకున్నారని మండిపడ్డారు. ప్రజలకు మంచి చేశారు కాబట్టే జగనన్న సింగిల్‌గానే ఎన్నికల్లో పోటీ చేస్తున్నారని తెలిపారు. అలాంటి నాయకుడిని మళ్లీ గెలిపించుకుంటే సంక్షేమం మీ వెంటే ఉంటుందని వివరించారు. చంద్రబాబు మాయమాటలు నమ్మితే సంక్షేమ పథకాలకు దూరమవుతారని హెచ్చరించారు. గత 40 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా తిరుపతిని అభివృద్ధి చేసిన వ్యక్తి భూమన అభినయ్‌రెడ్డి అని వెల్లడించారు. తనకు కూడా రాని ఆలోచనలు చేసి తిరునగరిని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారని తెలిపారు. 22 మాస్టర్‌ప్లాన్ రోడ్లను ఏకధాటిగా నిర్మించడమంటే సామాన్యమైన విషయం కాదన్నారు. అభివృద్ధి పనులు చేపట్టే సమయంలో ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గలేదని, ఓట్ల గురించి ఆలోచించలేదని, మన తిరుపతిని అద్భుతంగా తయారు చేయాలనే ఆకాంక్ష మాత్రమే అభినయ్ మదిలో ఉందేదని వివరించారు. నగర అభివృద్ధిని ప్రజలు ప్రత్యక్షంగా చూస్తున్నారు కాబట్టే అభినయ్‌ని గుండెల్లో పెట్టుకుని ఆదరిస్తున్నారన్నారు. ఓటు కోసం ఏ గడపకు వెళ్లినా ఎంతో ఆప్యాయంగా పలకరిస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో మేయర్ శిరీష, కార్పొరేటర్లు తూకివాకం శాలిని, తూకివాకం మహీధర్‌రెడ్డి, సులోచన శేఖర్‌రెడ్డి, రాయలసీమ విద్యాసంస్థల అధినేత ఆనందరెడ్డి, నితిన్‌రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు దొడ్డారెడ్డి సిద్దారెడ్డి, దొరైరాజ్, దుద్దేల బాబు, బొమ్మగుంట రవి, టౌన్ బ్యాంక్ చైర్మన్ కేతం జయచంద్రారెడ్డి, టౌన్‌బ్యాంక్ డైరెక్టర్లు అనిల్‌రాయల్, మాకం చంద్ర, కార్పొరేటర్ ఆరణి సంధ్య, నాయకులు సోమశేఖర్‌రెడ్డి, జీవరత్నంరెడ్డి, బాలాజీ, నరేష్, కుమార్, రాజ, శీను, ప్రేమ్, వాణి, ప్రభాకర్‌రెడ్డి, పెరుగు బాబూయాదవ్, కంకణాల రమేష్ పాల్గొన్నారు.

ఆనం గ్యాంగ్ ప్రలోభాలను నమ్మరు

- వైఎస్సార్‌సీపీ వెంకటగిరి ఎమ్మెల్యే అభ్యర్థి రామ్‌కుమార్‌రెడ్డి



మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి

వెంకటగిరి(సైదాపురం) : ఆనం రామనారాయణరెడ్డి వెంకటగిరిలో ఆనం గ్యాంగ్ ఏర్పాటు చేసుకుని ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తున్నారని, అయితే వారి మాయమాటలను ఎవరూ నమ్మరని వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో మొత్తం 175 స్థానాల్లో గెలుపే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగనన్న సారథ్యంలో ముందుకు వెళుతున్నట్లు వెల్లడించారు. ఆదివారం వెంకటగిరిలోని ఎస్‌జేఆర్ భవనంలో ఆయన విలేకర్లతో మాట్లాడారు. ముఖ్యమంత్రి చేపట్టనున్న బస్సు యాత్రను మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నేతృత్వంలో విజయవంతం చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. గత ఎన్నికల్లో ఇచ్చిన మాట మేరకు అన్ని హామీలను నెరవేర్చిన జగనన్నను ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారని తెలిపారు. అదే స్ఫూర్తితో జనం వైఎస్సార్‌సీపీని గెలిపించి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. వైఎస్సార్‌సీపీ బహిష్కృత ఎమ్మెల్యే ఆనం రామనారాయణరెడ్డి ఆత్మకూరుకు వెళ్లినా ఆయన ఆత్మ మాత్రం వెంకటగిరి చుట్టూ తిరుగుతోందని విమర్శించారు. అయినప్పటికీ ఆనం ట్రాప్‌లో జనం పడరని, ఇప్పటికైనా చీకటి రాజకీయాలు మానుకోవాలని స్పష్టం చేశారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా నేతలు, కార్యకర్తలు సమష్టిగా పని చేయాలని పిలుపునిచ్చారు.

భక్తులతో కిక్కిరిసిన శ్రీవారి మెట్టు



కాలినడక దారిలో దర్శన టోకెన్ల కోసం క్యూ కట్టిన భక్తులు

చంద్రగిరి: శ్రీవారిమెట్టు మార్గంలో ఆదివారం భక్తుల రద్దీ కొనసాగింది. ఉదయం 7.30 గంటలకే దర్శన టికెట్ల కోటా ముగియడంతో భక్తులు ఇబ్బందులు పడాల్సి వచ్చింది. వేసవి సెలవులు ప్రారంభం కావడంతో ఉదయం 6 గంటల నుంచే కాలినడకన భక్తులు శ్రీవారి దర్శనం కోసం క్యూ కట్టారు. అయితే టీటీడీ అధికారులు 3 వేల వరకు మాత్రమే టికెట్లను కేటాయించడంతో సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులు నిరాశ చెందారు.

ట్యాక్సీ, ఆటోవాలాల దందా!

శ్రీవారిమెట్టు మార్గంలో కాలినడకన తిరుమలకు వెళ్లే భక్తుల సౌకర్యార్థం టీటీడీ అధికారులు టోకెన్లను జారీచేస్తున్నారు. గతంలో 1,200వ మెట్టు వద్ద టికెట్ కౌంటర్‌ను ఏర్పాటు చేసి రోజుకు 6 వేల టికెట్ల చొప్పున భక్తులకు అందజేసేవారు. ఇటీవల శ్రీవారిమెట్టు మార్గంగుండా భక్తుల రాక తగ్గడంతో వాటిని 3 వేలకు కుదించడంతో పాటు శ్రీవారి మెట్టు మార్గం ప్రారంభంలోనే టికెట్లను కేటాయిస్తున్నారు. ఇదే ఆటో, ట్యాక్సీ డ్రైవర్లకు వరంగా మారింది. శ్రీవారి దర్శనం సులభంగా అయ్యేందుకు తిరుపతి నుంచి తిరుమలకు వెళ్లే భక్తులను ట్యాక్సీ డ్రైవర్లు నమ్మించి శ్రీవారిమెట్టు వద్దకు తీసుకొచ్చి, కాలినడకన టోకన్లను పొంది తిరిగి భక్తులను ట్యాక్సీలలో తిరుమలకు తీసుకెళ్తున్నట్టు ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో కాలినడకన తిరుమలకు వెళ్లే భక్తులకు టోకన్లు లభించక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో మాదిరిగా కాలినడకన వెళ్లే భక్తులకు టోకన్లను 1,200వ మెట్టు వద్ద కేటాయిస్తే, నిజమైన భక్తులకు దర్శన టోకన్లు లభిస్తాయని, ఇలా శ్రీవారిమెట్టు ప్రారంభంలోనే టోకన్లు కేటాయించడం ద్వారా టోకన్లు పొంది నడకమార్గంలో వెళ్లకుండా వాహనాల్లో తిరుమలకు వెళ్తున్నారని భక్తులు ఆరోపిస్తున్నారు.

నేత్రపర్వంగా ఊంజల్‌సేవ



శ్రీకాళహస్తీశ్వరాలయంలో ఆదివారం పౌర్ణమిని పురస్కరించుకుని ఊంజల్ సేవ కన్నుల పండువగా జరిగింది. మొదట ఆలయ అలంకార మండపంలో స్వామి, అమ్మవార్లను విశేషంగా అలంకరించారు. అనంతరం ధూప దీప నైవేద్యాలు సమర్పించి, ఊంజల్ సేవ మండపానికి వేంచేపు చేశారు. వేదమంత్రోచ్ఛారణల మధ్య ఊంజల్‌సేవ జరిగింది. పాలకమండలి చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, సభ్యులు పాల్గొన్నారు. - శ్రీకాళహస్తి

జనారణ్యంలోకి దుప్పి

వాకాడు : మండలంలోని అటవీ ప్రాంతం నుంచి దారి తప్పిన ఓ దుప్పి ఆదివారం వాకాడు శివాలయంలోకి ప్రవేశించింది. కుక్కలు తరమడంతో స్థానిక యువకులు కాపాడి కొత్తపట్నం ఫారెస్టు సెక్షన్ ఆఫీసర్ గాయం శ్రీనివాసులుకు సమాచారం అందించారు. ఆయన వెంటనే అక్కడకు చేరుకుని పశువైద్యశాలలో వైద్య పరీక్షలు చేయించారు. అనంతరం చిట్టమూరు మండలం ఎల్లసిరి రిజర్వు ఫారెస్టులో దుప్పిని వదిలిపెట్టారు.

శ్రీవారి సేవలో ప్రముఖులు



శ్రీవారి ఆలయం వెలుపల నటుడు బ్రహ్మానందం, కలెక్టర్ లక్ష్మీశ

తిరుమల: తిరుమల శ్రీవారిని ఆదివారం ప్రముఖ హాస్యనటుడు బ్రహ్మానందం, తిరుపతి కలెక్టర్ లక్ష్మీశ దర్శించుకున్నారు. వీరికి ఆలయ అధికారులు ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. శ్రీవారి దర్శనానంతరం ఆలయ రంగనాయకుల మండపంలో పండితులు వేద ఆశీర్వచనాలు అందించగా.. టీటీడీ అధికారులు ఘనంగా లడ్డూ ప్రసాదాలతో సత్కరించారు.

చెస్‌లో అన్నాచెల్లెలు ప్రతిభ



బహుమతి అందుకుంటున్న మన్యసాయి, ధన్యశ్రీ

చంద్రగిరి/పాకాల: రాష్ట్ర స్థాయి రాపిడ్ చెస్ టోర్నమెంట్‌లో చంద్రగిరికి చెందిన అన్నాచెల్లెలు సత్తా చాటారు. ఆదివారం అనంతపురంలో రాష్ట్ర స్థాయి రాపిడ్ చెస్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రగిరి పాతపేటకు చెందిన కె.మన్యసాయి 1,496 రేటింగ్‌లో 6 పాయింట్లను సాధించి ప్రథమ బహుమతి సాధించాడు. అదే విధంగా మన్యసాయి చెల్లెలు ధన్యశ్రీ అండర్–9 బాలికల విభాగంలో విజేతగా నిలిచింది. వీరిద్దరూ జూన్‌లో జరగనున్న ఇంటర్నేషనల్ ఫిడే రేటింగ్ చెస్ టోర్నమెంట్‌కు ఎంపికైనట్లు నిర్వాహకులు వెల్లడించారు. పిల్లలను ప్రోత్సహించిన తల్లిదండ్రులు డాక్టర్ స్వాతి, భువిందర్‌కు అభినందనలు తెలిపారు.

కోడ్ అతిక్రమించిన ఆర్టీసీ డ్రైవర్‌పై విచారణ

సాక్షి ఎఫెక్ట్..

చంద్రగిరి : ఎన్నికల కోడ్‌ను అతిక్రమించిన ఆర్టీసీ డ్రైవర్ బోడిరెడ్డి గురవారెడ్డిపై విచారణ చేపట్టినట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి టి.చెంగల్‌రెడ్డి తెలిపారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ మండలంలోని మండపంపల్లెకు చెందిన గురవారెడ్డి తిరుపతి డిపోలో డ్రైవరుగా విధులు నిర్వహిస్తున్నాడన్నారు. శుక్రవారం గుంగుడుపల్లె టీడీపీ నాయకులు చేపట్టిన ప్రచార కార్యక్రమంలో ఆయన పాల్గొన్నాడని చెప్పారు. శనివారం ఈ మేరకు సాక్షి పత్రికలో ''ఎన్నికల ప్రచారంలో ఆర్టీసీ డ్రైవరు'' అనే శీర్షికతో కథనం ప్రచురితంకావడంతో విచారణకు ఆదేశించామని వెల్లడించారు. తదనంతరం ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

వైఎస్సార్‌సీపీలోకి వలసల వెల్లువ



శ్రీకాళహస్తి : పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి



పెళ్లకూరు : పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే సంజీవయ్య, ఎన్‌డీసీసీబీ చైర్మన్ సత్యనారాయణరెడ్డి

శ్రీకాళహస్తి: వైఎస్సార్‌సీపీలోకి ఇతర పార్టీల నుంచి వలసలు కొనసాగుతున్నాయి. ఆదివారం శ్రీకాళహస్తి మండలం అక్కుర్తి గ్రామంలో టీడీపీ, జనసేనకు చెందిన 25 కుటుంబాలవారు పార్టీలో చేరారు. ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి వారికి కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. నేతలు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి పథకాలతోపాటు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి సేవా కార్యక్రమాలకు ఆకర్షితులై పార్టీలో చేరినట్లు వెల్లడించారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీవిజయానికి కృషి చేస్తామని స్పష్టం చేశారు.

ముచ్చటగా మూడోసారీ గెలుస్తాం : కిలివేటి

పెళ్లకూరు: సూళ్లూరుపేట నియోజకవర్గంలో ముచ్చటగా మూడోసారి గెలుస్తామని, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి కానుకగా అందిస్తామని ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య స్పష్టం చేశారు. ఆదివారం చిల్లకూరులోని ఎన్‌డీసీసీబీ చైర్మన్ కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి నివాసం వద్ద వివిధ ప్రాంతాలకు చెందిన టీడీపీ, జనసేన కార్యకర్తలు వైఎస్సార్‌సీపీలో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టీడీపీ, జనసేన కార్యకర్తలు స్వచ్ఛందంగా చేరడం శుభ సూచకమన్నారు. సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల్లో ఓటు అడిగే అర్హత టీడీపీ, జనసేనకు లేదని, ప్రజలు సైతం వారిని నమ్మడం లేదని తెలిపారు. సమష్టిగా పనిచేసి వైఎస్సార్‌సీపీని గెలిపించుకుంటామని వెల్లడించారు. మళ్లీ జగనన్నను ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు జనం ఎదురు చూస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఎంపీపీ పోలం రెడ్డి శేఖర్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు నన్నం ప్రిస్కిల్లా, పార్టీ మండల కన్వీనర్ వెంకటరత్నం పాల్గొన్నారు.

రణధీర్‌పురంలో టీడీపీకి భారీ షాక్



వైఎస్సార్‌సీపీలో చేరిన వారితో చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి



సభకు హాజరైన అశేష జనం



నేతలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న మోహిత్‌రెడ్డి

- వైఎస్సార్‌సీపీలో చేరిన 200 మంది టీడీపీ కార్యకర్తలు
- కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన తుడా చైర్మన్ చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

తిరుపతి మంగళం: తిరుపతి అర్బన్ మండలం, రణధీర్‌పురం పంచాయతీలో టీడీపీకి భారీ షాక్ తగిలింది. టీడీపీ నుంచి మాజీ ఎంపీటీసీ రేణుక గురుమూర్తితో పాటు ఏకంగా 200 మంది వైఎస్సార్‌సీపీలో చేరారు. ఆదివారం తుడా చైర్మన్, చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి సమక్షంలో పార్టీ కండువాలు కప్పుకున్నారు. జై జగన్, జై చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, జై మోహిత్ రెడ్డి అంటూ నినాదాలు హోరెత్తించారు. సమర్థవంతమైన నాయకుడు ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి తనయుడు చెవిరెడ్డి మోహిత్ రెడ్డిని అఖండ మెజారిటీతో గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో చెవిరెడ్డి మోహిత్ రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో పార్టీ నాయకులు, కార్యకర్తలను కుటుంబ సభ్యుల్లా భావిస్తూ.. అండగా నిలుస్తున్నట్ట వెల్లడించారు. రణధీర్ పురం గ్రామ పంచాయతీలో రూ.7 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. భవిష్యత్‌లో కూడా మరింత అభివృద్ధికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి, సంక్షేమం కొనసాగేందుకు మళ్లీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ఎంపీటీసీ మాజీ సభ్యులు రేణుక గురుమూర్తి మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా నిలిచే మనస్తత్వం కలిగిన ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ఆయన తనయుడు చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పాలకు మెచ్చి, వైఎస్సార్‌సీపీ సిద్ధాంతాలు నచ్చి పార్టీలో చేరినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో పార్టీ ఇన్‌చార్జ్ పీఎం.లక్ష్మీనారాయణ, సప్తగిరి కాలనీ పార్టీ ఇన్‌చార్జ్ అశోక్ కుమార్‌రెడ్డి, పంచాయతీ అధ్యక్షులు షేక్ రజాక్, సప్తగిరి కాలనీ అధ్యక్షులు మహమ్మద్ ఖాసిం, ఉప సర్పంచ్ మల్లెమొగ్గలు ఉమాపతి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

సుపరిపాలన వెంటే సకల జనులు



మాట్లాడుతున్న ఎంపీ గురుమూర్తి, పక్కన ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్, ఎంఆర్‌సీ రెడ్డి తదితరులు

గూడూరురూరల్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సుపరిపాలన వెంటే సకల జనులు ఉన్నారని ఎంపీ గురుమూర్తి తెలిపారు. ఆదివారం పట్టణంలోని పార్టీ కార్యాలయంలో నేతలు, కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మేరిగ మురళీధర్, నియోజకవర్గ పరిశీలకుడు ఎంఆర్‌సీ రెడ్డి పాల్గొన్నారు. ఎంపీ మాట్లాడుతూ ఎన్నికల యుద్ధానికి పార్టీ శ్రేణులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. గతంలో చంద్రబాబు సాగించిన అవినీతి పాలనకు చరమగీతం పాడి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఎన్నుకున్నామని, అదే స్ఫూర్తితో మళ్లీ గెలుపు దిశగా ముందుకు సాగాలని కోరారు. 14 ఏళ్లు పాలించిన చంద్రబాబు రాష్ట్ర ఖజానాను లూటీ చేశారని ఆరోపించారు. ఎంఆర్‌సీ రెడ్డి మాట్లాడుతూ గూడూరు నియోజకవర్గంలో మేరిగమురళీధర్, తిరుపతి పార్లమెంటులో గురుమూర్తిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. మేరిగ మురళీధర్ మాట్లాడుతూ జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయడమే అజెండాగా పార్టీ శ్రేణులు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. తల్లిలాంటి పార్టీకి వెన్నుపోటు పొడిచిన నాయకులకు తగిన బుద్ధి చెప్పాలని స్పష్టం చేశారు. అనంతరం యద్దల నరేంద్రరెడ్డి ఆధ్వర్యంలో వచ్చిన సుమారు 200 మంది యువతకు కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్‌పర్సన్ పొనకా దేవసేనమ్మ, సీఈసీ సభ్యులు ఎల్లసిరి గోపాల్‌రెడ్డి, బాలచంద్రరెడ్డి, ఎంపీపీ గురవయ్య, జెడ్పీటీసీ సభ్యులు ఊటుకూరు యామిని, పార్టీ మండల కన్వీనర్ మల్లు విజయకుమార్‌రెడ్డి, నాయకులు ఊటుకూరు మహేంద్రరెడ్డి, కొండూరు సునీల్‌రెడ్డి, వైస్ ఎంపీపీలు శ్రీనివాసులరెడ్డి, ఇంద్రాణి, సొసైటీ అధ్యక్షులు అట్ల శ్రీనివాసులరెడ్డి, సతీష్‌రెడ్డి, యల్లా శ్రీనివాసులరెడ్డి, నాగరాజు, రాజారెడ్డి, రాధాకృష్ణారెడ్డి పాల్గొన్నారు.

అత్యధిక ఆధిక్యమే లక్ష్యం

- సంక్షేమం.. అభివృద్ధి అండగా అడుగులు
- ప్రతి పంచాయతీలోనూ సత్తా చాటాలి
- వైఎస్సార్‌సీపీ చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి

భాకరాపేట: రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక ఆధిక్యంతో విజయం సాధించడమే లక్ష్యంగా కృషి చేయాలని వైఎస్సార్‌సీపీ చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం చిన్నగొట్టిగల్లు మండలం పార్టీ నేతలు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, బూత్ కమిటీ సభ్యులతో పంచాయతీలవారీగా సమావేశాలు నిర్వహించారు. మోహిత్‌రెడ్డి మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో నియోజకవర్గంలోని అన్ని మండలాల్లోనూ ఎమ్మెల్యేగా తన తండ్రి చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డికే ఆధిక్యం ఇచ్చారన్నారు. ఇప్పుడు కూడాగా అదే స్ఫూర్తితో మరింత ఆధిక్యాన్ని అందించి చంద్రగిరి కోటపై వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేయడానికి మీ అందరి ఆశీస్సులు కావాలని విజ్ఞప్తి చేశారు. తన తండ్రి పోటీ చేసిన సందర్భంగా నియోజకవర్గం ప్రజలు అందించిన మెజారిటీతో చిత్తూరు పార్లమెంటు అభ్యర్థి రెడ్డెప్ప మరింత మెజారిటీతో గెలుపొందడంపై కూడా సంబరాలు చేసుకున్నామని గుర్తు చేశారు. ప్రతి మండలంతోపాటు, పోస్టల్ బ్యాలెట్‌లలో కూడా భారీ విజయానికి ఉద్యోగులు సైతం సహకరించారన్నారు. ఆనాటి విజయంతో పాటు మరింత మెజారిటీ పెంచేలా మనం ప్రజల్లోకి వెళ్లాలని కోరారు. గత ఎన్నికల్లో మనకు మండలాల వారీగా వచ్చిన మెజారిటీ ఓట్లను కూడా మనం గుర్తు చేసుకునే ప్రచారంలో దూసుకుపోవాలని సూచించారు. నాన్న ఎమ్మెల్యేగా నియోజకవర్గ ప్రజలకు అనునిత్యం అండగా ఉన్నారని తెలిపారు. చిన్నగొట్టిగల్లు, ఎర్రావారిపాళెం మండలాలను తుడా పరిధిలోకి తీసుకొచ్చి అభివృద్ధికి చేశారని వెల్లడించారు. అలాగే జగనన్న అమలు చేసిన నవరత్నాలతో ప్రతి కుటుంబం లబ్ధి పొందిన విషయాన్ని కూడా ప్రజలకు ఒకసారి గుర్తు చేయాలని కోరారు. సమావేశంలో ఎంపీపీ బాలం యుగంధర్ రెడ్డి, సీడీసీఎంఎస్ చైర్మన్ సహదేవరెడ్డి, ఎమ్మెల్యే సోదరుడు చెవిరెడ్డి రఘునాథరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు కొండారెడ్డి, వైస్ ఎంపీపీ దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఈతకు వెళ్లి బాలుడి మృతి

కోట : మండలంలోని అగ్రహారంలో ఆదివారం ఈతకు వెళ్లి ఓ బాలుడు మృతి చెందాడు. వివరాలు.. గ్రామానికి చెందిన రమణమ్మ, మునెయ్య కుమారుడు జశ్వంత్(16) తన స్నేహితులతో కలిసి ఈతకు వెళ్లాడు. ఈ క్రమంలో నీటి గుంతలో చిక్కుకుని మునిగిపోయాడు. స్థానికుల సాయంతో మృతదేహాన్ని వెలికితీశారు. జశ్వంత్ ఇటీవలే పదోతరగతి సప్లిమెంటరీ పరీక్షలు రాసినట్లు కుటుంబీకులు తెలిపారు. కుమారుడు మృతి చెందడంపై తల్లిదండ్రులు కన్నీరుమున్నీరయ్యారు. దీనిపై పోలీసులకు ఎలాంటి సమాచారం అందలేదు.


వైభవంగా ముగిసిన లక్ష కుంకుమార్చన



కుంకుమార్చనలో కొలువైన గంగమ్మ

తిరుపతి కల్చరల్ : తిరుపతిలోని తాతయ్యగుంట గంగమ్మ ఆలయంలో మూడు రోజులుగా చేపట్టిన లక్ష కుంకుమార్చన ఆదివారం వైభవంగా ముగిసింది. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారిని విశేషంగా అలంకరించి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మండపంలో కొలువుదీర్చారు. వేద మంత్రోచ్చారణల నడుమ శాస్త్రోక్తంగా లక్ష కుంకుమార్చన నిర్వహించారు. చివరి రోజున నాలుగు విడతలుగా చేపట్టిన కుంకుమార్చనలో సుమారు 476 మంది దంపతులు పాల్గొన్నారు. భక్తులకు అమ్మవారి వెండి డాలర్, పసుపు, కుంకుమ, పసుపుదారం, ప్రసాదం అందజేశారు. ఈ క్రమంలోనే అమ్మవారికి సమర్పించిన కుంకుమను సోమవారం నుంచి భక్తులకు పంపిణీ చేయనున్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ కట్టా గోపీయాదవ్, ఈఓ మమత, సభ్యులు టి.వెంకటేశ్వరరావు, పి.ధనశేఖర్, ఎం.హరినాథ్‌రెడ్డి, వి.కృష్ణమ్మ, టి.రమణమ్మ, వి.గీత, ఎస్.భారతి పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం



చంద్రశేఖర్ మృతదేహం

శ్రీకాళహస్తి : నాయుడుపేట– పూతలపట్టు జాతీయ రహదారిపై తొట్టంబేడు మండలం పొయ్య గ్రామం వద్ద ఆదివారం జరిగిన ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందాడు. వివరాలు.. కర్ణాటకలోని కోలార్ జిల్లాకు చెందిన చంద్రశేఖర్(36), చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లెకు చెందిన డ్రైవర్ రవిచంద్రారెడ్డి ఈనెల 22వ తేదీన బొలేరోలో లగేజీని తీసుకుని రాజమండ్రికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో ఉండగా పొయ్య వద్ద రోడ్డు పక్కన ఆగిఉన్న లారీని ఢీకొన్నారు. ఈ ప్రమాదంలో చంద్రశేఖర్ అక్కడికక్కడే మృతిచెందగా, రవిచంద్రారెడ్డి గాయపడ్డాడు. సమాచారం అందుకున్న ఎస్‌ఐ రాఘవేంద్ర, సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకున్నారు. చంద్రశేఖర్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం శ్రీకాళహస్తి ఏరియా ఆస్పత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

తుంబురు తీర్థం..
సర్వం సిద్ధం



పాపవినాశనం డ్యామ్ వద్ద భక్తులకు అన్న ప్రసాదం పంపిణీ చేస్తున్న శ్రీవారి సేవకులు



భక్తులకు అరటి పండ్లను అందిస్తున్న శ్రీవారి సేవకులు

తిరుమలలో సోమవారం నిర్వహించనున్న తుంబురు తీర్థ ముక్కోటికి టీటీడీ విస్తృతంగా ఏర్పాట్లు చేసింది. ఫాల్గుణ శుద్ధ పౌర్ణమిని పురస్కరించుకుని విశేష సంఖ్యలో భక్తులు శేషాచల అడవుల్లోని తుంబురుతీర్థ ముక్కోటికి తరలివస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం ఉదయం 5 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు భక్తులను తుంబురు తీర్థానికి అనుమతించారు. శ్రీవారి సేవకుల ద్వారా భక్తులకు అన్నప్రసాదం, నీళ్లు, మజ్జిగ పంపిణీ చేశారు. వైద్య బృందాలు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, అంబులెన్స్‌లను అందుబాటులో ఉంచారు. భక్తులను సోమవారం ఉదయం 5 నుంచి 11 గంటల వరకు మాత్రమే తుంబురు తీర్థానికి అనుమతించనున్నట్లు టీటీడీ అధికారులు వెల్లడించారు. ఏర్పాట్లను వీజీఓ నందగోపాల్, ఆరోగ్యశాఖాధికారి శ్రీదేవి, వైద్యాధికారి కుసుమకుమారి, అన్నప్రసాదం ప్రత్యేకాధికారి జీఎల్ఏ శాస్త్రి పర్యవేక్షించారు.

– తిరుమల





భక్తులను విచారిస్తున్న విజిలెన్స్, పోలీస్ అధికారులు, పాలు పంపిణీ చేస్తున్న శ్రీవారి సేవకులు

ఎట్టెట్టా?

దేశంలో తొలి సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ 1951 అక్టోబర్ 25 నుంచి 1952 ఫిబ్రవరి 21వరకు నాలుగు నెలల పాటు జరిగింది. అత్యల్పంగా 1980లో జనవరి 3 నుంచి 6వ తేదీ వరకు నాలుగు రోజుల్లోనే ఎన్నికలు ముగిశాయి. ఆ తర్వాత అత్యంత సుదీర్ఘ కాలం ఈ ఏడాది జరగనున్న ఎన్నికలే. ఏప్రిల్ 19 నుంచి జూన్ 1వ తేదీ వరకు 44 రోజుల పాటు ఎన్నికల ప్రక్రియ కొనసాగనుంది. 1962 నుంచి 1989 మధ్య పది రోజుల పాటు ఎన్నికల ప్రక్రియ కొనసాగగా, 2004లో 21రోజులు, 2009లో 30 రోజులు, 2014లో 36 రోజులు, 2019లో 39 రోజుల పాటు సార్వత్రిక ఎన్నికలు కొనసాగాయి. – తిరుపతి సిటీ

